ప్రజాశక్తి

శనివారం 16 నవంబర్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

నీటిపై మాటైనా చెప్పకుండానే!

- సరఫరా అంతరాయంపై సమాచారం ఇవ్వకుండానే నిలిపివేత
- లీకుల గుర్తింపులోనూ అధికారుల నిర్లక్ష్యం
- తరచూ మరమ్మతులతో గుంటూరులో తాగునీటికి కటకట

ప్రజాశక్తి-గుంటూరు

తాగునీటి సరఫరాలో గుంటూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. పైప్‌లైన్ల లీకులు సకాంలో గుర్తించకపోవటం, గుర్తించినా సకాలంలో స్పందించకపోవటంతో తరచూ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. మరమ్మతుల వల్ల తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడే సమాచారాన్నీ ప్రజలకు ముందుగానే తెలపకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

శుక్రవారం సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ప్రధాన పైపులైన్‌పై ఏర్పడిన లీకుల మరమ్మతుల విషయంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోంది. శుక్రవారం నుండి పనులు చేపడుతున్నట్లు శుక్రవారమే ప్రజలకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నీటి సరఫరా ఇచ్చిన తర్వాత పనులు చేపడతామని ప్రకటించినా రిజర్వాయర్లకు సమీపంలో ఉన్న కొద్ది ప్రాంతాల్లో తప్ప గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో నీటి సరఫరా కాలేదు. దాదాపు సగంపైనా నీటి సరఫరా నిలిచిపోయింది. తక్కెళ్లపాడు పంపింగ్‌లైన్ నుండి తాగునీటి సరఫరా జరిగే లాడ్జి సెంటర్‌లోని హెచ్‌ఎల్‌ఆర్, గుజ్జనగుండ్ల, స్తంభాలగరువు, వికాస్ నగర్, ఏటి అగ్రహారం, కోర్ట్ కాంపౌండ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎఎంసి, కెవిపి కాలనీ రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలకు సరఫరా నిలిచింది. శనివారం సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. ఆదివారం పాక్షికంగా ఇస్తామని చెప్పినా గతానుభవాల దృష్ట్యా నమ్మకం లేదు. దీంతో ముందుగా ఎలాంటి ఏర్పాట్లూ చేసుకోలేని ప్రజలు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఇంటి అవసరాల కోసం వాటర్ ప్లాంట్ల వద్ద నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఒకటో అంతస్తు, ఆపైన అంతస్తుల్లో ఉండే వారు కింది నుంచి నీటిని తీసుకెళ్లాల్సి వస్తుంది. సీనియర్ సిటిజన్లు నివశించే ఇళ్లలో పరిస్థితి వర్ణణాతీతం.



సంజీవ్ నగర్‌లో పైపులైను మరమ్మతులు చేస్తున్న కార్మికులు

వాస్తవానికి ప్రధాన పైప్ లైన్‌పై మూడు రోజుల క్రితమే లీకులు ఏర్పడినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. నగర కమిషనర్ ఆ ప్రాంతంలో పర్యటనకు వెళ్లినప్పుడు లీకులు గుర్తించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కూడా మరమ్మతులు చేపడుతున్న విషయం ప్రజలకు

2లో



జెండా ఆవిష్కరిస్తున్న నర్సింగరావు

విద్యుత్ సంస్కరణలను తిప్పికొట్టాలి

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి - రాష్ట్ర సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విద్యుత్ సంస్కరణలను ఐక్యంగా తిప్పికొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరు బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు), యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (యుఇసిడబ్ల్యాయు) సంయుక్త ఆధ్వర్యంలో 'విద్యుత్ రంగం-ప్రభుత్వ విధానాలు-సవాళ్లు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. అన్ని జిల్లాల నుండి ఆయా యూనియన్ల నాయకులు హాజరయ్యారు. సదస్సుకు యుఇఇయు, యుఇసిడబ్ల్యాయు రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు, జె.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. తొలుత సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలనే మార్చాయన్నారు. ప్రజలకు విద్యుత్‌ను అందించటం ప్రభుత్వాల బాధ్యతని, కానీ ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని ప్రైవేటు కంపెనీలకు కట్టబెడుతూ వారికి లాభాలు దోచిపెడుతున్నాయని వివరించారు. ఢిల్లీలో కరెంటు, నీరు తక్కువ ధరకు ఇస్తామన్న ఆప్‌కు ప్రజలు ఓటేశారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో బషీర్‌బాగ్ ఉద్యమం తర్వాత అప్పటి టిడిప ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ భారాలను తిరస్కరించిన ఓడించారని గుర్తు చేశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును కేంద్రం నాలుగుసార్లు ప్రవేశపెట్టి విఫలమైందన్నారు. భవిష్యత్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే

2లో



బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పల్నాడు కలెక్టర్ తదితరులు

ఘనంగా జనజాతీయ గౌరవ దినోత్సవం

బిర్సా ముండాకు పల్నాడు కలెక్టర్ తదితరుల నివాళి

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : గిరిజనలకు భూమి, వారి హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు మాచర్ల మండలం బెల్లంకొండవారిపాలెం చెంచుకాలనీలోని గిరిజన ఆశ్రమ పాఠశాల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత బిర్సా ముండా చిత్రపటానికి పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ దివాస్'గా భారత ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. చెంచుల గూడేలలో మౌలిక సదుపా యాల కల్పన, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి 'జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్' పథకం ఏడాదిగా అమలుతోందని చెప్పారు. 'ధర్తీ ఆభాజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్' కార్యక్రమాన్ని కొత్తగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భ:గా గిరిజన బాలికల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 11 విభాగాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్టాళ్లను ఏర్పాటు చేయగా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. 11 సంక్షేమ పథకాలను లబ్ధిదార్లకు అందించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిటీసీ మంగమ్మ, జెడ్‌పిటిసి మల్లు స్వామి, డీఈవో చంద్రకళ, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, డిఎల్‌డిఎ గబ్రు నాయక్, గృహనిర్మాణ పీడీ వేణుగోపాల్‌రావు, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, ఐటిడిఎ శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

ఎరువులకు అదనపు ధర.. చిత్తు కాగితమే బిల్లు..!


దుకాణదారుని నిర్వాకం

లైసెన్స్ తాత్కాలిక సస్పెన్షన్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతుల వద్ద అధిక ధరలు వసూలు చేయడంతోపాటు బిల్లును సైతం సరిగా ఇవ్వని దుకాణంపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని మోహన్ ట్రేడర్స్ అనే దుకాణానికి వెళ్లిన రైతులు రెండు బస్తాల ఎరువును కొనుగోలు

2లో



రైతుకు దుకాణదారుడు బిల్లుగా ఇచ్చిన కాగితం



రెక్కలు విచ్చుకున్న చిన్నారులు...!

కోలాహలంగా అమరావతి బాలోత్సవ్ 7వ పిల్లల పండుగ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ)

సిద్ధార్థ అకాడమీ ఆవరణ శుక్రవారం రంగుల హరివిల్లులా దర్శనమిచ్చింది. అమరావతి బాలోత్సవ్ 7వ పిల్లల పండుగ కోలాహలంతో నిండిపోయింది. రకరకాల దుస్తులు, రంగురంగుల అలంకరణతో ఆ ప్రాంగణం ఇంద్ర ధనస్సును ఆవిష్కరించినట్లనిపించింది.! విశాలమైన ప్రాంగణంలో ఎటుచూసినా కోలాహలం నెలకొంది. సాంస్కతిక పోటీలు, ఏ తరగతి గదిలో చూసినా వకత్వం, రచన, మట్టితో బొమ్మలు,

2లో





ఎరువులకు అదనపు ధర..

చిత్తు కాగితమే బిల్లు..!

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఒక్కో బస్తాకు రూ.50 అదనంగా దుకాణదారుడు వసూలు చేయడంతో దీన్ని ప్రశ్నించిన రైతు తనకు బిల్లు కావాలని అడిగాడు. దీంతో ఓ కాగితం ముక్కపై దుకాణం స్టాంప్, ఎరువు పేరును రాసి సంతకం పెట్టి దుకాణ యజమాని ఇచ్చాడు. ధరను సైతం రాయలేదు. దీనిపై రైతు మళ్లీ ప్రశ్నించగా అతకు మించి రసీదు ఇవ్వనని దుకాణదారుడు నిర్లక్ష్యపు సమాధానమిచ్చాడు. దీంతో చేసేదేమీ లేక రైతు ఎరువును తీసుకుని వెళ్లాడు. ఈ విషయం విలేకర్లకు తెలిసి ఇదే సమయంలో వట్టిచెరుకూరులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభానికి వచ్చిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించారు. రైతులను ఇబ్బంది పెడితే సహించబోమని, అటువంటి దుకాణదార్ల లైసెన్సులు రద్దు చేస్తామని మంత్రి వాఖ్యానించారు. ఇది తెలిసిన మండల వ్యవసాయాధికారి అరుణకుమారి హుటాహుటిన మోహన్ ట్రేడర్స్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ప్రస్తుత సీజన్ వరకూ రైలుకు ఎరువులు, పురుగు మందులు విక్రయించే వీల్లేకుండా లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. డీలర్లకు సరఫరా చేసే అవకాశం ఉటుందన్నారు. ఇదిలా ఉండగా ఈ దుకాణదారునిపై గతంలోనే రెండు 6ఎ కేసులు నమోదు చేసినట్లు ఏవో తెలిపారు.

నీటిపై మాటైనా చెప్పకుండానే!

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించకుండా జాప్యం చేశారు. సాధారణంగా శివారు కాలనీల్లో తాగునీటి సరఫరా అంతంత మాత్రంగా ఉంది. అరకొర నీటి సరఫరాతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు కొద్దిపాటి సరఫరా కూడా నిలిచిపోయింది. నగరంలో ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజవర్గంలో మొదటి నుండి నీటి సరఫరాపై విమర్శలు వస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు గతంలో అనేకసార్లు జిఎంసి కౌన్సిల్ సమావేశాల్లో ప్రశ్నించారు. కొన్ని ప్రాంతాలకు ఎక్కువగా, కొన్ని ప్రాంతాలకు తక్కువగా సరఫరా జరుగుతుంది. అన్ని ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది, ఆపైన ఎఇలు, డిఎలు, ఇఇలు, ఎస్ఇ ఇలా వందల మంది అధికారులున్నా నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సరపరాలో ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

బాలల సంరక్షణ కేంద్రంలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జిల్లా బాలల సంరక్షణ కేంద్రంలో కాంట్రాక్టు విధానంలో ఉద్యోగాల భర్తీకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి పీడీ టి.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డిసిపియు) నందు ఖాళీగాయున్న ఒక అకౌంటెంట్ (స్త్రీ/పు), ఒక సోషల్ వర్కర్ (పురుషులు), ఒక అవుట్ రీచ్ వర్కర్ (పురుషులు), శిశు సంరక్షణ కేంద్రంలో ఖాళీగా ఉన్న 4 ఆయా పోస్టులు, పిడుగురాళ్ల చిల్డ్రన్ హోమ్‌లో ఒక హౌస్ కీపర్ (ఔట్సోర్సింగ్) పద్ధతిన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జులై నాటికి 18-42 ఏళ్ల లోపు వారు అర్హులని పేర్కొన్నారు. http://palnadu.ap.gov.in/ 2 https://wdcw.ap.gov.in) 2 ధరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టిఓఆర్) ప్రకారం పూర్తి చేసి అన్నీ ధ్రువపత్రాల నకళ్లు జత చేసి వచ్చే నెల 2వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు నరసరావుపేట పీడీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు.

కలెక్టరేట్‌లో బిర్సా ముండాకు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

జాతి గౌరవాన్ని, దేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న గిరిజన జాతుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో ప్రభుత్వం జన జాతీయ గౌరవ దినోత్సవం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జన జాతీయ గౌరవ దివస్ వేడుకలలో కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. సేవాలాల్, ఎకలవ్యుడు, చెంచులక్ష్మి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, వెన్నలకంటి రాఘవయ్య, గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు బీర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, తదితరుల చిత్రపటాలకు కలెక్టర్ నాగలక్ష్మి, డిఆర్ఓ ఖాజావలీ, గిరిజన నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బీర్సా ముండా, అల్లూరి రామరాజు తదితరుల పోరాటాన్ని గుర్తు చేశారు. గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అందజేస్తున్న పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజనులను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా సంక్షేమ కార్యక్రమాల అమలు చేయాలని, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్‌ను పున:ప్రారంభించాలని, గిరిజన గురుకుల పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. మైదాన ప్రాంత గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని, జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మురళీధర్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలను తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారాలు పెరుగుతాయని, ఉద్యోగులు, వర్కర్ల ఉద్యోగ భద్రత కొరవడుతుందని చెప్పారు. నవంబర్ 26న దేశా వ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు చేపట్టే ర్యాలీలు, సభల్లో విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ప్రభావం మొదట వినియోగదారులపైనే పడుతుందన్నారు. మీటర్ రీడర్లు, బిల్ కలెక్షన్ ఏజెంట్లు ఉపాధి కోల్పోతారన్నారు. పర్మినెంట్, కాంట్రాక్ట్ వర్కర్లు ఐక్యంగా విద్యుత్ రంగం పరిరక్షణకు ఉద్యమించాలన్నారు. యుఇసిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక యూనియన్ సిఐటియు, అనుబంధ సంఘాలేనన్నారు. విద్యుత్ సంస్థల నష్టాలకు యాజమాన్య వైఖరే కారణమని విశదీకరించారు. ఇష్టారాజ్యాంగా అవసరం లేకపోయినా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికాలు కొనుగోలు చేసి వినియోగించుకుండా ఉంచుతున్నారని, సాధారణ మీటర్లు రూ.వెయ్యి ఉంటే, స్మార్ట్ మీటర్లు రూ.7 వేలకు కొనుగులు చేశారని, భారాన్ని మళ్లీ ప్రజలపైనే వేస్తారని అన్నారు. కాంట్రాక్ట్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయని, అందులో భాగంగానే విద్యుత్ రంగం ప్రైవేటీకరణ విధానాలని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ సంస్థ మనుగడ, ఉద్యోగులకు భద్రత ఆధారపడి ఉందన్నారు. ఉద్యోగులు, కార్మికుల్ని ఐక్యం కానివ్వకుండా జరిగే ప్రయత్నాలను గుర్తించాలని కోరారు. సదస్సులో యుఇసిడబ్ల్యూయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముజఫర్ అహ్మద్, యుఇఇయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.నాగబ్రహ్మాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, యుఇసిడబ్ల్యూయు జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు, జిల్లా అధ్యక్షులు జి.పవన్, కార్యదర్శి కె.రాంబాబు, రాష్ట్ర కోశాదికారి విజయరావు, ఎల్.రాజు, వీరాంజనేయులు, శ్రీనివాస్, సుమన్, ఆరోగ్యదాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన అవసరం

అమరావతి బాలోత్సవంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలని, సామాజిక అంశాలను పరిశీలిస్తూ అవగాహన కల్పించుకోవాలని సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు అన్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శుక్రవారం అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండుగ శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. పాలడుగు ముఖ్య అతిథిగా పాల్గొని బాలోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలోత్సవంతో ఎంతో మంది ప్రతిభ వెలుగులోకి వస్తోందన్నారు. పిల్లల ప్రతిభా ప్రదర్శనకు ఇది చక్కని వేదికగా ఉందన్నారు. విద్యార్థుల్లో అద్భుత మేధస్సు దాగి ఉందని, దానికి వెలికితీయడానికి ఇటువంటి పండుగలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అమరావతి బాలోత్సవ్ గౌరవాధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజం నుండి పిల్లలు అనేక అంశాలను అవగాహన చేసుకోవాలన్నారు. సామాజిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి రామిశెట్టి కొండలరావు మాట్లాడుతూ నేటి విద్యా విధానం మార్కులు, ర్యాంకుల మయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఉన్న సజనాత్మక శక్తిని వెలికితీయాలనే లక్ష్యంతో పిల్లల పండుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. చక్కటి ఆలోచనా దక్పథం పెంపొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. 200 పాఠశాలల నుండి 15 వేల మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో విద్యార్థులకు ఉచ్చితంగా ట్యూషన్ సెంటర్లను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత అధ్యక్షులు ఎస్‌పి.రామరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యకు ప్రభుత్వాలు వేల కోట్లు ఖర్చు చేస్తున్నా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే ప్రయత్నం చేయడంలేదన్నారు. ఈకార్యక్రమంలో క్రిడాయి విజయవాడ అధ్యక్షులు దాసరి రాంబాబు, పివిఆర్ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ తుమ్మల వంశీ, ప్రముఖ ఇంజినీర్ వంగర శ్రీనివాసరావు, బాలోత్సవ్ బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, విద్యాకన్నా, కె.స్వరూపరాణి పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యతోపాటు ఇతర కళలలోనూ విద్యార్థులు రాణించాలని, సెల్ ఫోనులకు అలవాటు పడి పుస్తకాలు చదవడం మానివేయకూడదని బాలల సంఘం జిల్లా నాయకులు ఎన్.భావన్నారాయణ అన్నారు. గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర నగర్‌లో బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు బంగారు భవిష్యత్తుకు దారితీస్తాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ప్రణాళికంగా బద్ధంగా చదువుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉంటాయని, వాటిని వెలికి తీయటానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతి కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డులోని ప్రగతినగర్ జరిగిలో జరిగిన కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక నాయకులు జాన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులందరు చాచా నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని ఆయన బలంగా నమ్మేవారని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన బాల, బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు . గుజ్జనగుండ్లలో జరిగిన కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఎస్.కె.షకీలా పాల్గొని బహుమతులు అందించారు. ట్యూషన్ టీచర్స్ శిరీష, బ్రహ్మానందం, రవీంద్రబాబు, సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, ఎస్.కె.ఖాసింవలి పాల్గొన్నారు.



బహుమతి అందచేస్తున్న జాన్‌బాబు

రెక్కలు విచ్చుకున్న చిన్నారులు...!

(మొదటి పేజీ తరువాయి)

హరికథలు, భారత నాట్యాలు, వినూత్నమైన కళా రూపాల ప్రదర్శన... ఇలా పిల్లలు రెక్కలు విచ్చుకున్న పక్షుల్లా అలా అలా పరుగెడుతుంటే ప్రతి ఒక్కరిలో ఏదో తెలియని అనుభూతి. వయసు మళ్లిన పెద్దలు సైతం వారితో కలిసి కూడా పిల్లల్లా మారిపోయారు. తమ వయస్సును మరిచిపోయారు. సిద్దార్ధ అకాడమీ ప్రాంగణంలో మొదటి రోజు కనిపించిన అపురూప దశ్యాలివి. అమరావతి బాలోత్సవ్ అంటే ఏమిటో తెలియని వారంతా, దారిన పోయేవారు కూడా, ఏమిటిది, ఏమిటది, ఒక్కసారిగా ఈ కోలాహలం ఏమిటిది... అంటూ సిద్దార్ధ ప్రాంగణంలోకి తరలి రావడం కనిపించింది. వందలాది పాఠశాలల నుంచి వచ్చిన వేలాది మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు,



వివిధ పోటీలకు న్యాయనిర్ణేతలు, వారికి నిరంతరం అన్ని సదుపాయాలు కల్పిస్తున్న వందలాది వాలంటీర్లతో



బాలోత్సవ్ పిల్లల పండుగ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. అరవైకి పైగా ఈవెంట్లతో సాగిన పోటీలు మరో రెండ్రోజులు సాగనున్నాయి.



మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్, నర్సరావుపేట.

ఎ.ఎస్.నెం. 228/2024

సవ్వాని వెంకటేశ్వర్లు S/o వెంకటస్వామి,హిందూ, వ్యాపారం, వయస్సు (46), ఇంటి నెం.13-4-68/3, ఆధార్ నెం. 5868 2702 7589, శ్రీనివాస్ నగర్ నర్సరావుపేట పట్టణం పల్నాడు జిల్లా,
సెల్ నెం. 7013781279 ..... అప్పిలెంటు.

వర్సెస్

చెన్నుపాటి నారాయణరావు, తండ్రి : ఎరుకలయ్య చౌదరి, డోర్ నెం. 13-4-69/107, శ్రీనివాసనగర్, నర్సరావుపేట, పల్నాడుజిల్లా. ....రెస్పాండెంటు

మా క్లయింటు దాఖలు చేసిన పై నెంబరు అప్పీలు గౌరవనీయులు పై కోర్టువారి ఎదుట పెండింగ్‌లో కలదు. పై నెంబరు అప్పీలులో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు అనేక పర్యాయములు నోటీసుల నిమిత్తం ప్రాసెస్ చెల్లించి నోటీసులు పంపినప్పటికీ, అట్టి నోటీసులను తీసుకొనకుండా, కోర్టువారి ఉత్తర్వులను ఖాతరు చేయనందున, శ్రీ కోర్టువారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుడమైనది. పై నెంబరు అప్పీలు 228/2024 ది.22-11-2024 శుక్రవారం వాయిదా అయి ఉన్నది.సదరు వాయిదా తేదీన ఉదయం 10.30. గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ యొక్క ప్లీడరుగారి ద్వారా గానీ మీకున్న అభ్యంతరములు తెలియపర్చుకో వలసినదిగా కోర్టువారు ఈ ప్రకటన జారీ చేసినారు.

వాయిదాతేది :ది. 22-11-2024

ఇట్లు
కట్టా నారపరెడ్డి,
అడ్వకేటు,
పాతూరు, నర్సరావుపేట.
సెల్ నెం : 94405 77926, 8309088434

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో

O.S NO: 30/2023

బిట్వీన్
మక్కెన సురేష్ బాబు ..... వాది

vs

అన్నపరెడ్డి నాగిరెడ్డి .... ప్రతివాది

To,
అన్నపరెడ్డి నాగిరెడ్డి, తండ్రి : సాంబిరెడ్డి, నివాసం, కె.ఆర్ విలాస్ ప్లాట్ నెంబర్.5B, విద్యానగర్ 1st లైన్, ఆంజనేయస్వామి గుడి వద్ద, గుంటూరు టౌన్ అండ్ మండలం

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 19-11-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు

వాయిదా తేదీ. 19-11-2024

శ్రీ బి.ఎల్. చిన్నయ్య గారు,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి. సెల్ :**9848771757**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.31/2023

షేక్ ఖాశింపీరా ...... వాది

వర్సెస్

1.షేక్ మహబూబ్ వలి మరియు ఎనిమిది మంది ఇతరులు .... ప్రతివాదులు

7వ ప్రతివాది అడ్రసు

షేక్ ముంతాజ్ బేగం అలియాస్ ఖాజాబి
భర్త: మునీర్ మౌలాలి, (టీచర్)
వయసు:: 57 సం॥, ముస్లిమ్, గృహిణి
ఇంటి నెం: 87-8-861, లక్ష్మినగర్ కాలనీ
25వ వార్డు, గుంటూరు, (ఎ.పి.)

7వ ప్రతివాదిపై నోటీసు

పై నెంబరు గల కేసు వాది రిజిష్టర్ సెటిల్‌మెంట్ దస్తావేజు రద్దు పరచు నిమిత్తం మీపై సదరు కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నాడు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నావు. కావున కోర్టు వారు నీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 29-11-2024 ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ లేక ప్లీడరు ద్వారా గానీ హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా నీకు తెలియజేయడమైనది.

// పై కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 29-11-2024

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి
వాది తరపు అడ్వకేట్
మార్కాపురం.

IN THE COURT OF THE XI TH ADDL. DISTRICT JUDGE, TENALI

MVOP NO. 14/2021

Between:
Munnangi Josaf Tambi @ Koteswara Rao ..... Petitioner

Vs

G.Lal Bahadur Sastry & others ... Respondents

To,
G. Lal Bahadur Sastry, S/o Jacob,
R/o D.No. 5-22-25, Itha Nagar,
Tenali, Guntur District.

పై నెంబరు MVOPలో పలుమార్లు కోర్టువారు మీకు కోర్టుద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా సమన్లు జారీ చేసినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. ది. 19-12-2024న పై నెంబరు MVOP వాయిదా ఉన్నది. కావున ది. 19-12-2024 న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ప్రత్యుత్తరం ఇవ్వని యెడల సదరు దావాను మీ పరోక్షంలో విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది: 19-12-2024

ఎస్.కె.కాలేషా అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9949448699

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :: TENALI

E.P. NO. 97 /2024 IN O.S.No. 297/2014

Between :
Muppala Veeraiah .....D.Hr.

And

Davuluru Venkata Ramaiah ....J.Dr.
(JDR) Davuluru Venkata Ramaiah,
S/o. Subba Rao, R/o. Hanumanpalem Village, Kollipara Mandal, Guntur District

పై నెంబరు ఇ.పి.లో పైతెల్పిన జె.డి.ఆర్. అయిన మీకు పై శ్రీకోర్టువారి ద్వారా పంపిన నోటీసులను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారము ది. 29-11-2024వ తేదీ ఉదయం గం.10-30 ని॥లకు శ్రీకోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

దిండు శ్రీనివాస్ B. Com, B.L.,
డి.హెచ్.ఆర్.తరుపున న్యాయవాది.
తెనాలి. సెల్ నెం : 9849229704.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT CHILAKALURIPETA

I.A No. 1095 of 2019

in

O.S. No. of 2016

Between:-

Kapil Chit Funds Pvt. Ltd, Rep. By it's Legal Officer, Chilakaluripeta Branch, Guntur District.

...Petitioner/Plaintiff

And

Chelluboina Srinivas & Others

...Respondents/Defendants

Notice to Respondents 4 & 5

1. Uyyala Venkateswarlu, S/o. Prakasa Rao, Rio. D. No: 3-14-91. Old Pattabhipuram, Guntur, Guntur District.

(Respondent No. 4)

2. Pothukuchi Pavan Kumar, S/o. Pardhasaradhi, C/o. Kapil Chit Funds Pvt. Ltd... Zonal Office, Moghalrajpuram, Vijayawada.

(Respondent No. 5)

Please take notice that the above Petitioner had filed for recovery of Suit amount and the Honourable Court ordered notice to both of you and posted the case to 29-11-2024 for your appearance. So both of you are here by requested to appear before the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta on 29-11-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta)

T. Rama Krishna,
Advocate
Chilakaluripeta

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT CHILAKALURIPETA

I.A No. 1096 of 2019

in

O.S. No. of 2016

Between:-

Kapil Chit Funds Pvt. Ltd, Rep. By it's Legal Officer, Chilakaluripeta Branch, Guntur District.

...Petitioner/Plaintiff

And

Panguluri Saritha & Others

....Respondents/Defendants

Notice to Respondent No. I

1. Panguluri Saritha, W/o. Bujji Babu, R/o. D. No: 4-5-29/38/, 3/7, Vidya Nagar, Guntur, Guntur District.

(Respondent No. 1)

Please take notice that the above Petitioner had filed for recovery of Suit amount and the Honourable Court ordered notice to you and posted the case to 06-12-2024 for your appearance. So you are here by requested to appear before the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta on 06-12-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Principal Civil Judge (Junior Division) at Chilakaluripeta)

T. Rama Krishna,
Advocate
Chilakaluripeta

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL SMALL CAUSES SPECIAL COURT I AT CHENNAI

M.C.O.P.No.1999 OF 2024

Minor.Aalla Jai surya Reddy, S/o. Aalla Rajasekhar Reddy, Rep by its Natural guardian & mother Mrs.Sandhya Alla W/o. Aalla Rajasekhar Reddy, 1-326, Srinagar, Ramapuram, Guntur, Andhra Pradesh District-522414. **...Petitioner**

Vs

1.Vadisala SubbaReddy, S/o.Pedda Appireddy,
2.The Manager, ICICI Lombard General Insurance Co,Ltd., **...Respondents**

TO

Vadisala SubbaReddy, S/o.Pedda Appireddy, 4-315, Main road, Dachepalli, Nadikundi, Dachepalli, Palnadu, Andhra Pradesh - 522414

Sir,

Please take notice that the above Mentioned case stands posted to 22.11.2024 for your appearance before the Court. failing which the matter will be decided set ex-parte. Therefore you are required to appear before the court on 22.11.2024 by 10.30.A.M

Counsel for Petitioner

ANUSARALA, B.A.,B.L.,
ADVOCATE
No.34, Law Chambers, High Court Buildings, Chennai-600 104
Small cause Court, Chennai

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No: 469/ 2020

Between:
Burela Nageswara Rao ....Plaintiff

And

Pattem Veeranjaneyulu and Others ..... Defendants

To.
D-4 Shaik Gousya,W/o. Khaja Mohiddion,R/o. Door No: 24-29-68, 18th Nallacheruvu, Guntur, City & Dt.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:28-11-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:28-11-2024

జూపూడి రంగరాజు,
జూపూడి యజ్ఞదత్,
వాది తరపు అడ్వకేట్స్,
రైలుపేట, గుంటూరు.

---

200 రోజుల యాక్షన్ ప్లాన్ పనులపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో 200 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబరు 31 నాటికి పూర్తి చేసేలా పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టోరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ జిల్లాలో 200 రోజుల యాక్షన్ ప్లాన్ పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులు వేగవంతం అయ్యేలా జిల్లాస్థాయి అధి కారులు, క్షేత్ర స్థాయి ఉద్యోగులు, సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతు పనుల ప్రతిపాదనలు, పదవ తరగతి ట్యూటర్స్ భర్తీ, విద్యార్థుల 100 శాతం బయోమెట్రిక్ హాజరు తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో మరమ్మతుపనులు పూర్తి చేయాలని, శంకరన్ నాలెడ్జి సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వైద్యారోగ్య శాఖలలోని వివిధ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన కార్యక్రమాలలో నవంబరు చివరి నాటికి 60శాతం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకం ప్రదర్మన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిట్ అధికారి బి.ధనలక్ష్మి ముఖ్య అతితిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ పాఠకులు, పుస్తక ప్రియులు అందరూ పుస్తక ప్రదర్శనను సందర్శించి వినియోగించుకోవాలని కోరారు. సంజీవని పాలీ క్లినిక్ డైరెక్టర్ ఆనెం సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు.అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్య క్రమంలో కె.ఝాన్సీలక్ష్మి, యం.సీతారామయ్య, కె.చిన్నపరెడ్డి, యన్.నాగిరెడ్డి, ఐ.వి.దుర్గారెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌పిసిఐ సర్వేకు ప్రజలు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఎన్పీసిఐ సర్వే వేగవంతం చేయాలని, సర్వే కోసం ఇంటికి వచ్చే సచివాలయ కార్యదర్శులకు తగిన సమాచారం ఇచ్చి సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం నగరంలో వార్డు సచివాలయ కార్యదర్శులు చేస్తున్న సర్వేలను కమిషనర్ బ్రాడీపేట, విద్యానగర్‌లోని పలు ప్రాంతాల్లో పరిశీలించి, జియో ట్యాగ్, నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) అప్ లోడ్ వేగవంతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా చేపడుతున్న సర్వేకి నగర ప్రజలు తగిన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. హౌస్ హోల్డ్ ని జియోట్యాగ్ చేయడం ద్వారా సంబంధిత వార్డు సచివాలయ కార్యదర్శికి సదరు నివాసం మ్యాపింగ్ అవుతుందని, దీని ద్వారా సచివాలయం పరిధిలో నివాసాలు, జనాభా వివరాలు సమగ్రంగా ఉంటాయన్నారు. ఎన్పీసిఐ సర్వేలో కార్యదర్శులు ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యుల బ్యాంక్ అకౌంట్లకు వారి ఆధార్, ఫోన్ నంబర్‌ని లింక్ చేసుకోవాలన్నారు. అలాగే బ్యాంకు అకౌంట్‌లు లేని వారు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో రూ.2తోనూతన అకౌంట్ ఓపెన్ చేసి సచివాలయ కార్యదర్శులకు వివరాలు అందించవచ్చున్నారు. క్షేత్ర స్థాయి విధుల్లో అలసత్వంగా, నిర్లక్ష్యంగా ఉండే సచివాలయ కార్యదర్శులపై నివేదిక ఇవ్వాలని నోడల్ అధికారుల్ని ఆదేశించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరులో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులను నేరుగా పరిశీలించిన తర్వాతే బిల్లుల చెల్లింపు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ అరండల్‌పేట, ద్వారకా నగర్, అన్నపూర్ణ నగర్ ప్రాంతాల్లో పర్యటించి సిసి రోడ్లు, డ్రైన్లు వంటి పూర్తి అయిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో ఎమినిటీ కార్యదర్శులు అక్కడే ఉండి పనులను పరిశీలించాలన్నారు. పూర్తి అయిన పనులు నిర్దేశిత గడువుకు ముందే డ్యామేజి అయితే సంబంధిత కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులు భాధ్యత వహించాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ శ్రీవల్లి, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసిపి మల్లికార్జున, డిఈఈలు నాగభూషణం, రమేష్‌బాబు, ఎస్ఎస్ సోమ శేఖర్, ఏఈ చైతన్య పాల్గొన్నారు.

17న పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు : కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ -గుంటూరు, రాయల్ క్లబ్ - నరసాపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఈనెల 17న నర్సాపురంలోని గన్నాబత్తుల పెద్ద తాత తులసమ్మ తెలగా కళ్యాణ మండపంలో సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో అందజేస్తున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్‌చంద్ర తెలియజేశారు. 200 మందికి రూ. పది లక్షల ఉపకార వేతనాలుగా పంపిణీ చేయనున్నారన్నారు. ఇందులోరూ. రెండు లక్షలు తులసి సీడ్స్ వారు అందిస్తున్నారన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు హాజరై స్కాలర్‌షిప్‌లు అందచేస్తారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతల గ్రామానికి చెందిన దండే సుబ్బారావు శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందాడు. వివరాలు ఇలాఉన్నాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గురజాల మండలం దైద గ్రామంలోని శివాలయానికి బంధు, మిత్రులతో కలిసి ఆటోలో వెళ్లారు. తిరిగి ఆటోలో రెంటచింతలకు బయలుదేరిన కొద్ది నిమిషాలకే ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో దండే సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మీ ప్రసన్న, కుమారుడు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో చోరీ


ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని కొండ్రముట్ల సచివాలయం, ఆరోగ్య కేంద్రంలో గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి చోరీ చేశారు. సచివాలయం తాళాలను పగలగొట్టి కంప్యూటర్లు, సిపియు, ఇన్వర్టర్, రైతు సేవ కేంద్రంలో ప్రింటర్, కంప్యూటర్లు, గ్రామ ఆరోగ్య కేంద్రంలో మందుల బాక్సులు ఎత్తు కెళ్లారు. ఉదయాన్నే విధులకు వెళ్లిన సిబ్బంది తాళాలు పగలగొట్టి ఫర్నిచర్ ధ్వంసం చేసి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీ ఘటనపై ఆయా శాఖల అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హామీలు విస్మరించి భారాలు వేస్తున్నారు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అధిక ధరలు, ఇసుక సరఫరా తదితర ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజాపోరు యాత్రలో భాగంగా శుక్రవారం పిడుగురాళ్ల, మాచవరం తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టారు. సిపిఎం పిడుగురాళ్ల మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ధరలను అదుపు చేస్తామని, విద్యుత్ భారాలు తగ్గిస్తామని ఎన్నికలకు ముందు హామీనిచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని పార్టీలు ఇప్పుడు ఇబ్బడి ముబ్బడీగా భారాలేస్తున్నాయని విమర్శించారు. సామాన్యులు కొనలేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రూ.18 వేల కోట్లు ప్రజలపై భారాలు మోపుతోందని మండిపడ్డారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెబుతున్నా ప్రభుత్వం జమచేస్తామని చెబుతున్న డబ్బులు సకాలంలో పడడం లేదని అన్నారు. వినియోగదారులు ముందుగానే డబ్బు ఇచ్చే పనిలేకుండానే సిలిండర్లు ఇవ్వాలని కోరారు. ఇల్లు కట్టుకునే వారికి ఇసుక అందుబాటులో లేకపోవడం, భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరక్కపోవడంతో వంటి పరిస్థితిని సత్వరమే చక్కదిద్దాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులపై దాడి వంటి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుమతి వ్వొద్దని కోరారు. శివారు ప్రాంతాల్లోని పేదలు నివసించే కాలనీల్లో సదుపాయాలు కల్పించాలని, వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదార్లకు అందించాలని, పేదల ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయాల్లో ధికార్లకు వినతిపత్రాలు ఇచ్చారు. ఎస్.వెంకటకృష్ణ, షేక్ బాబు, హుస్సేన్, భాస్కరరావు, ముక్కంటి, హస్సాన, సైదా, అప్పారావు, మస్తాన్, బ్రహ్మానాయుడు, జాఫర్, సత్యనారాయణ, సాయి, పాల్గొన్నారు.

పిడుగురాళ్ల, మాచవరంలో సిపిఎం ధర్నాలు



ధర్నా చేసి వినతి పత్రం ఇస్తున్న నాయకులు


తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

క్వింటాళ్ పత్తి రూ.10 వేలకు కొనాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

పత్తిని క్వింటాళ్ రూ.10 వేలకు సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని రైతు సంఘం కోరింది. ఈ మేరకు తహశీల్దార్ దానియేలుకు సంఘం నాయకులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శేషారావు మాట్లాడుతూ కొనుగోలును వెంటనే ప్రారంభించాలని, తేమశాతం నిబంధనలు సడలించి రైతు వద్ద ఉన్న పంట మొత్తం కొనాలని కోరారు. మద్దతు ధరను రూ.7521 నుండి రూ.10 వేలకు పెంచాలన్నారు. కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులు అందలేదని, ఈ నేపథ్యంలో పంట అమ్ముకోవడానికి వీలుగా వారందరికీ అధికారులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి వారి వద్ద పంటనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న నిత్యాసర ధరలను నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.మస్తాన్‌రావు, వై.నరేంద్ర, మల్లేశ్వరరావు, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ అచ్చంపేట మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అచ్చంపేట

12వ పిఆర్సీని వెంటనే ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ప్రకాష్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో యుటిఎఫ్ సర్ణోత్సవ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రుల ఆసక్తి చూపించాలని కోరారు. ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని, జీవో 117 రద్దుచేసి ఒక్కో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అనుమతులివ్వాలని డిమాండ్ చేశారు అనంతరం యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా తుమ్మ సౌరెడ్డి, అధ్యక్షులుగా ఎ.వెంకటేశ్వర్లు సహాధ్యక్షులుగా ఎ.రఘునాథన్, ఎస్.వాసవి కన్యన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మస్తాన్‌వలి, కోశాధికారిగా సిహెచ్ పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు. ఎం.శ్రీనివాసరావు, సిహెచ్ రమేష్, కె.వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ బాషా, సురేష్ పాల్గొన్నారు.

పట్టభద్ర ఓటు కోసం 715 దరఖాస్తులు

ప్రజాశక్తి- వెల్దుర్తి



ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు కోసం వెల్దుర్తి మండల పరిధిలో 715 అర్జీలు అందినట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ షేక్ బాషా శుక్రవారం తెలిపారు. దరఖాస్తులంన్నింటినీ బూత్ లెవల్ అధికారులు విచారణ చేస్తారని, అనంతరం పై అధికారులకు సిఫార్సు చేస్తారని పేర్కొన్నారు. వారికి దరఖాస్తుదారులు సహకరించాలని, బిఎల్‌ఓలు అడిగిన పత్రాలను అందించాలని అన్నారు.

గంజాయి నుండి మిమ్మల్ని మీరే కాపాడుకోవాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు



మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసులు

గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల జోలికి పోకుండా నీతివంతమైన సమాజానికి కృషి చేయాలని యువతకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యు.శ్రీనివాసులు సూచించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు సౌజన్యంతో జనచైతన్య సమితి అద్వర్యంలో పెదకూరపాడులోని శ్రీకాకతీయ డిగ్రీ కళాశాలలో డ్రగ్ ప్రివెన్షన్‌పై కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగంలో తోటివారు బలవంతం చేస్తే మీకే ఆవిచక్షణ ఉండాలని, తమను తాము రక్షించుకోవాలని అన్నారు. గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ యువత దైనందిన జీవితంలో మంచి అలవాట్లు పాటించాలని, ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇ.అశోక్‌బాబు మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డి.విజయ్ బెన్నిబాబు, పేస్ సొసైటీ సెక్రటరీ రమేష్, జన చైతన్య సమితి కార్యదర్శి టి.సాంబశివరావు, కో-ఆర్డినేటర్ వి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నర్రా సురేంద్రబాబు

సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు

ప్రజాశక్తి-ఈపూరు

రైతుల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ ఈపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తేస్తున్నట్లు అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి ఎన్.సురేంద్రబాబు తెలిపారు. స్థానిక సహకార సంఘం కార్యాలయం వద్ద 71వ అఖిలభారత సహకార వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జెండాను ఎగరవేశారు. సురేంద్రబాబు మాట్లాడుతూ నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. పంటలకు మద్దతు ధర కోసం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. సహకార సంఘం ద్వారా కోల్డ్ స్టోరేజీ నిర్మాణం చేస్తున్నామని, జనరిక్ మందుల షాపు, కామన్ సర్వీస్ కేంద్రాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కో-ఆపరేటివ్ అధికారి పి.వెంకటేశ్వర్లు, సీఈవో పి.కోటేశ్వరరావు, సైదులు, మురళి, సుబ్బారావు, నాగలక్ష్మయ్య పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో దుస్థితిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే అరవిందబాబు ప్రస్తావన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఎన్ని ప్రభుత్వాలు మారిన సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో స్థితిగతులు మారడం లేదని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో 9 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని, వాటిలో ప్రీమెట్రిక్ 4, పోస్ట్ మెట్రిక్ 5 హాస్టళ్లున్నాయని చెప్పారు. వీటిల్లో 3 హాస్టళ్లకు మాత్రమే సొంత భవనాలున్నాయని, మిగతావి అద్దె భవనాల్లో నడుస్తున్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాలు ఎక్కడా లేవన్నారు. హాస్టల్లో పూర్తి సామర్థ్యం 1200 మంది కాగా మరో 500 మందిని చేర్చుకున్నామన్నారు. వీరంతా బాగా చదవాలంటే హాస్టళ్లలో సదుపాయాలు ఉండాలని సంబంధిత మంత్రిని కోరారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని విస్మయి ఆత్మహత్యయత్నం జరిగిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా కన్వీనర్ కోటా సాయికుమార్ అన్నారు. రాజుపాలెం మండలంలోని కొండమోడులోని అంజిరెడ్డి విద్యాసంస్థల్లో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న కేరళ రాష్ట్రానికి చెందిన విస్మయ అనే విద్యార్థిని గురువారం విద్యా సంస్థల మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య యత్నం చేసుకోవడంపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని, యాజమాన్యం తప్పిదం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం వైఫల్యం ఉండబట్టే వారు ఈ ఘటనను గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆత్మహత్యాయత్నం చేసిన సందర్భంలో బాధితురాలిని వెంటనే సమీప వైద్యశాలకు కాకుండా ఎక్కడో దూరంగా నరసరావుపేటలోని యాజమాన్యానికి చెందిన హాస్పిటల్‌కు తీసుకెళ్లడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై వివరాలను సైతం గోప్యంగా ఉంచారని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని కోరారు. తాజా ఘటనలో బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఈశ్వర్ ఇంజనీరింగ్‌లో టెన్నిస్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో శుక్రవారం యూనివర్సిటీ స్థాయి టెన్నిస్ (మెన్ - ఉమెన్) టీమ్ ఎంపికలు జరిగాయి. ఎంపికలను అస్సోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ - ఐసిటి జెఎన్‌టియుకె యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ జిపి రాజు పర్యవేక్షించారు. కళాశాల సెక్రెటరీ - కరస్పాండెంట్ షేక్ కరీమ్ మోహిద్దీన్ మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయి టెన్నిస్ ఎంపికలకు తమ కళాశాల వేదిక కావడం గర్వంగా ఉందన్నారు. యూనివర్సిటీ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22 నుండి 26వ తేదీ వరకు కేరళ రాష్ట్రం తిరువనంతపురం యూనివర్సిటీ ఆఫ్ కేరళలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పల్నాడు జిల్లా తరపున ఆడనున్నట్లు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



భారాలపై ప్రజాపోరు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేసిన భారాలు దించండి అంటూ సిపిఎం తెనాలి కమిటి ఆధ్వర్యంలో ప్రజాపోరు ప్రచార ఉద్యమం ముగింపు సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై దేశ వ్యాప్తంగా ప్రచార ఉద్యమం చేపట్టాలన్న సిపిఎం కేంద్ర కమిటి పిలుపు మేరకు నవంబర్ 8న తెనాలిలో ప్రజాపోరు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కేంద్రం తెచ్చిన జిఎస్టి పన్నులు కారణంగా నిత్యావసరాలు ధరలతో పాటు పండ్లు, హోటల్ తిను బండారాలు ధరలు కూడా భారీగాపెరిగాయని అన్నారు. ధరలపై నితంత్రణ లేక పేద ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రస్తుత పాలక ప్రభుత్వాలకు ఇవేమీ పట్టట్లేదన్నారు. ఉచిత ఇసుక అంటూ ప్రగల్బాలు పలుకుతున్న ప్రభుత్వం ఇసుక కొరత తెచ్చిందన్నారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయిందన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుముఖంపట్టినా పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గకపోవడం శోచనీయమన్నారు. నవంబరు నుంచి విద్యుత్ చార్జీలు యూనిట్‌కు 40 పైసలు పెరగ బోతున్నాయని తెలిపారు. అవసరంలేని స్మార్ట్ మీటర్ల



భారాన్ని ప్రజల నెత్తిన వేయబోతున్నారని అన్నారు. రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ పంట కాల్వలో పూడికలు తొలగించాలని, పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ పనులు పూర్తి చేయాలని కోరారు. జగ్గడిగుంటపాలెం వద్ద మూసివున్న రైల్వే గేటును తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి, కె రవి కుమార్, పి జోనేష, ఎం సాంబశివరావు, ఎన్ రాజ్య లక్ష్మి, వై ఈశ్వరి, వెంకటేశ్వర్లు, భవన నిర్మాణసంఘం నాయకులు ఆర్ శ్రీనివాసరావు, శెట్టి ఏసేబు, కె వెంకట్, పి దాసు, ఎం ఆధాం, టి ఏసుపాదం, కుమార్, ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు ఎస్ సుబ్రమణ్యం, జి రవీంద్ర, కె దుర్గా ప్రసాద్, నాయకులు టి వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై ఎసిసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు చట్టపరంగా, న్యాయపరంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు శుక్రవారం మోకాళ్లపై నిలబడి దీక్ష శిబిరంలో తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ యాజమాన్యం మొండివైఖరి విడనాడాలని ఇతవుపలికారు. కోర్టు తీర్పులను సైతం ధిక్కరిస్తారని ప్రశ్నించారు. న్యాయస్థానాలపై గౌరవం ఉంచైనా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ట్రిబ్యునల్ కోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు జరపవలసిన అవసరం ఉందని చెప్పారు. న్యాయం అడిగిన కార్మికులపై బైండోవర్ కేసులు పెడతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని 370 కుటుంబాలతో ముడిపడి ఉన్న ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించి తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ, సూరి, సాంబయ్య, యెహెూషువ, ఆశీర్వాదం, బి నవనీతం, శారద, నారమ్మ, రమాదేవి, టి నాగేశ్వరరావు, గురవయ్య, ఇమాంబి, సాంబశివరావు, ఎస్ కే జానీ, ఆశిష్ పాల్గొన్నారు.



వివేక విద్యాసంస్థలో కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జీవితమనే నీ సినిమాకు నువ్వే హీరో అవకాశాలను ఉపయోగించుకో, మంచి దర్శకుడువై జీవితాన్ని తీర్చిదిద్దుకో, బ్లాక్ బాస్టర్ విజయాన్ని సాధించమని విద్యార్థులనుద్దేశించి తెనాలి తహశీల్దార్ గోపాలకృష్ణ అన్నారు. కల్చరల్ ఫెస్ట్ రెండో రోజు వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారా యణ అధ్యక్షతన తహశీల్దార్ మాట్లాడారు. నీతి కథల పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్రలు, సామాజిక స్పృహ, పుస్తకాలు చదవడం ద్వారా ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాలను నిర్దేశించు కోవాలని సూచించారు. కొల్లిపర ఎఆర్ఆర్జె కళాశాల ట్రెజరర్ బ్రహ్మారెడ్డి, శ్రీ కళానిలయం సెక్రెటరీ ప్రభాకరరెడ్డి మాట్లాడుతు ప్రస్తుత విద్యార్థుల నడవడికను వివరించారు. అనంతరం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ మాచారి, షహనాజ్ బేగం, ప్రేమ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామరాజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్రభావంపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసం సమీపంలోని చిగురు ఆశ్రమంలో నవజీవన్ బాలభవన ఆధ్వర్యంలో శుక్రవారం బాలలపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై ఆ సంస్థకోఆర్డినేటర్ ఎస్ జాకబ్



రాజు అవగాహన కల్పించారు. నీ తోడు మానసిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వచ్చిన తర్వాత అందులో మంచి చెడు రెండు ఉన్నాయని చెప్పారు. మంచి కంటే చెడు ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల యువత వక్రమార్గంలో పైనుంచి అవకాశం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈనెల 20వ తేదీ వరకు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గంలోని 50 ప్రభుత్వ పాఠశాలలు, మరియు కళాశాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. మరియు చక్కటి ఉపన్యాసం, చిత్రలేఖనం, పాటలు, అభ్యుదయ నాటికలు కు సంబంధించి పోటీలు ఉంటాయని చెప్పారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన అభిలాష్, రత్న బిందు, వినీతలకు నవజీవన్ బాల భవన్ ఫాదర్ మిల్క్, చిగురు ఇంచార్జ జోష్ణ, బహుమతులు అందజేశారు.



మాట్లాడుతున్న జి సుదర్శన్ బాబు

రాష్ట్ర పైలెట్ ప్రాజెక్టుగా తెనాలిలో సర్వే

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశానికి ఆర్థిక మూల స్తంభాలని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి సుదర్శన్ బాబు అన్నారు. శుక్రవారం ది తెనాలి క్లాత్ మర్చంట్స్ రిటైల్ అసోసియేషన్ జక్కా ఉదయ శంకర్ మీటింగ్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఎంఎస్ఎంఈ సర్వేపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర పైలెట్ ప్రాజెక్టుగా తెనాలి పట్టణంలో సర్వే చేపట్టామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం చేపట్టిన సర్వేకు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ పథకం ద్వారా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ ఏకీకృత పోర్టల్ ప్రారంభించిందని అన్నారు. తయారి, సేవా, వాణిజ్య రంగాల్లో అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చి పోర్టల్‌కు అనుసంధానించడమే సర్వే ప్రధాన లక్ష్యమన్నారు. పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వేలో డేటాను సేకరించి పోర్టల్‌ను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈ లకు అందించే పథకాలు, బ్యాంక్ రుణాలు సులభంగా పొందడం, ఆలస్యమైన చెల్లింపుల నుంచి ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజరు ఆవుల జయలక్ష్మి, ది తెనాలి రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల సాంబశివరావు, కార్యదర్శి కోట మాలకొండలరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

సామాజిక దృక్పథమే యుటిఎఫ్‌కు గుర్తింపు

ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎందరో నాయకుల త్యాగాల ఫలితం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటు అని ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం తాడేపల్లిలో మండల స్వర్ణోత్సవ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయులు సంఘంలో ఉన్నపుడు చాలా శక్తిమంతంగా ఉంటారని, వ్యక్తులుగా ఉన్నపుడు అంత బలంగాఉండరని తెలిపారు. తాను కూడా సామాన్య కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసానని గుర్తు చేసుకున్నారు. సామాజిక దృక్పథంతో పనిచేయబట్టే యుటిఎఫ్ సంఘానికి అంత గుర్తింపు ఉందన్నారు. అలాంటి సంఘాన్ని మీరు మరింత బలపరిచి సంఘ చైతన్యాన్ని పొంది సమాజానికి పాఠ్యపుస్తకాలు చదువు మాత్రమే కాదు సమాజాన్ని కూడా అర్థం చేసుకొని భవిష్యత్తు విద్యార్థులకు సమాజానికి ఉపయోగపడే ఉపాధ్యాయులుగా తయారు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యు. రాజశేఖర్ మండల అధ్యక్షులు సిహెచ్ ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుబ్బారావు, జిల్లా కార్యదర్శి టి ఆంజనేయులు, ఆడిట్ కన్వీనర్ అడవి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షప్రధాన కార్యదర్శులుగా ఎంవి సుబ్బమ్మ, సిహెచ్ సుబ్బారావు, గౌరవాధ్యక్షులుగా సిహెచ్ ఆనంద కుమార్, సహాధ్యక్షులుగా రాంబాబు, సుధారాణి, కోశాధికారిగా బురాన్, జిల్లా కౌన్సిలర్‌గా కాశీ అన్నపూర్ణ, అన్వర్ బెన్వర్ తదితరులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.



నవాళులర్పిస్తున్న సిపిఎం నాయకలు ఎం రవి తదితరులు

సిపిఎం అభిమాని కట్టెపోగు నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిపిఎం అభిమాని కట్టెపోగు నాగేశ్వరరావు (90) గురువారం రాత్రి స్వగ్రామం నిడమర్రులో కన్నుమూశారు. శుక్రవారం ఆయన భౌతిక కాయానికి సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి , సిపిఎం నిడమర్రు 1, 2, శాఖల సభ్యులు నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతు నిడమర్రులో సిపిఎం ఏర్పడినప్పటి నుండి నాగేశ్వరరావు పార్టీతోనే ఉన్నారన్నారు. సిపిఎం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాజధాని నాయకులు భాగ్యరాజ్, రెండో శాఖ కార్యదర్శి నాగేశ్వరరావు, వీరయ్య, కే బుల్లబ్బాయి, కే ప్రకాష్ రావు ఎం రాజముని, కే స్టాలిన్, ఈ మరియదాసు తదితరులు న్నారు.



ఇంటి స్థలం అర్జీలు రాస్తున్న రామకృష్ణ, ఇతర నాయకులు

పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పేదలకు ఇంటి స్థలం ఇచ్చి, నిర్మాణం చేపట్టాలిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. నగరంలోని పేదలకు రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో శారదా కాలనీ మామిళ్లపల్లి మాల కొండయ్య, స్థూపం సెంటర్‌లో అర్జీలు రాసే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి ఐదు నెలలు అవుతుందని, ప్రభుత్వ హామీని గుర్తించి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి మంజూరు చేసిన రూ.1.80 లక్షలు ఏమాత్రం సరిపోవని, నిర్మాణం పూర్తి కాదని అన్నారు. నూతన ప్రభుత్వమైనా దీనిపై దృష్టి సారించాలన్నారు. కనీసం రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అర్హుల నుంచి అర్జీలు స్వీకరించి ఈనెల 18న అధికారులకు అందజేస్తామని, సిఎంను కలిసి పేదల ఆవేదన తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కె.మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

కూలిన గోడలకు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రకాశం బ్యారేజీ దిగువన సాయిబాబా గుడి దగ్గర నుండి పుష్కర ఘాట్ల మెట్ల వరకు మూడు ప్రాంతాల్లో కృష్ణా నది చూడటానికి వచ్చే యాత్రికుల భద్రత కోసం 15 ఏళ్ల క్రితం నిర్మించిన గోడ మూడు చోట్ల ఇటీవల కూలిపోయింది. ఆదమర్చి అటు పక్కకి వెళ్లా రో అంటే సంగతులు...... అనే శీర్షిక ప్రజాశక్తి జిల్లా టాబ్లాయిడ్‌లో పది రోజుల క్రితం వార్త కథనం వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అధికారులు శుక్రవారం పాడైపోయిన గోడను మూడు ప్రాంతాల్లో మరమ్మతులు పూర్తి చేశారు.



వేతనాల కోసం 18 నుండి సమ్మె

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్లో ఐల ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించక పోవడంతో 18 తేదీ నుండి సమ్మెలోకి వెళుతున్నట్లుగా సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఏపీఐఐసీ గేటు వద్ద కార్మికులు ఆటోనగర్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం బాలాజీ మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా జీతాలు చెల్లించకపోవడంతో సమ్మెలోకి కార్మికులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చాలీచాలని రూ. 10,500 మాత్రమే నెలకు ఇస్తున్నారని అన్నారు. అవి కూడా సక్రమంగా చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. అధికారులు, కాంట్రాక్టర్ ఇంతవరకు పట్టించుకోవడం దారుణమని అన్నారు. ఈ మేరకు కార్మికులు ఆటోనగర్‌లో సమ్మెకు మద్దతు ఇవ్వాలని, సహాయ సహకారాలు అందించాలని షాపుల యజమాలను కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన



ప్రజాశక్తి- మాచర్ల రూరల్

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మాచర్ల పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయగా అబ్దుల్ కలాం సేవా సమితి ఫౌండర్ షేక్ పాషావలి ప్రారంభించారు. గ్రంథాలయ అభివృద్ధి చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఎన్నో విలువైన పుస్తకాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌ఛార్జి కె.ఫణిభూషణ్, సంగీత ఉపాధ్యాయులు లాలు సాహెబ్, పాఠకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సత్తెనపల్లి

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక ప్రదర్శన మాదకద్రవ్యాలపై అవగాహన, గ్రంథాలయాల వలన ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సబ్ జైల్ సూపర్నెంట్ విశ్వేశ్వరరావు పలు అంశాలను వివరించారు.

ప్రజాశక్తి - అమరావతి

విజ్ఞానం, వినోదం, సైన్స్ పరిజ్ఞానం పొందాలంటే పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందని తల్లం ప్రదీప్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి గ్రంథాలయ ఇన్‌ఛార్జి ఎం.వెంకాయమ్మ అధ్యక్షత వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలతోపాటు ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.





ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రంథాలయాధికారి వీరాంజమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హిందీపండిట్ సుభాని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి గ్రామపెద్దలు రాజ గోపాల్‌రెడ్డి మాట్లాడారు. పుస్తకాలు మనలను మరింత జ్ఞానవంతులను చేస్తాయని, పుస్తకం నిజమైన స్నేహితుడని అన్నారు. ఇతిహాసాలు, నీతి కథలు చదవాలని సూచించారు. చిన్నప్పటి నుంచి పుస్తకాలను చదివేలా పిల్లలను ప్రోత్సహించాలన్నారు.



బిర్సా ముండాకు ఘన నివాళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్వాతంత్ర్య సమర యోధుడు, అడవి జాతి ప్రజల కోసం పోరాడిన బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పూలమాలలేసి నివాళులర్పించారు. స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ 22 ఏళ్ల వయసులోనే బిర్సా ముండా వీరోచితంగా పోరాడారని, బీహార్, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో బ్రిటిష్ వారిని తరిమికొట్టేందుకు కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీనునాయక్, బి.చిన్న నాయక్, ఎం.సాంబయ్య, బి.రాంబాబు నాయక్, కె.వాగ్యా నాయక్, టి.వెంకట నగేష్ పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - అచ్చంపేట

మండలానికి 33 కెవి విద్యుత్తు లైను సత్తెనపల్లి మండలం అబ్బూరు నుంచి మాత్రమే వస్తోందని, సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు ఇబ్బందులు గురవుతున్న దృష్ట్యా మరొక లైనును వేస్తున్నట్లు మండల విద్యుత్ ఎఇ జి.శికోటిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట, తాళ్ళచెరువు, చల్లగరిక, మాదిపాడు సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు శనివారం, ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.



బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బెల్టుషాపులు నిర్వహిస్తే సంబంధిత మద్యం షాపు లైసెన్సు రద్దు చేస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు హెచ్చరించారు. ఆ శాఖాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిపై ప్రైవేటు మద్యం వ్యాపారులతో సత్తెనపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.విజయ్‌కుమార్ శుక్రవారం సమావేశమయ్యారు. బాటిల్‌పై ముద్రించిన, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలని, అధికంగా వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. అనధికార మద్యం, నాటుసారా విక్రయాలు, రవాణా గురించి తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అనుమానితులు, అక్రమ విక్రేతలను బైండోవర్ చేస్తామని, అప్పటికీ వారి తీరు మారకుంటే జరిమానా విధిస్తామని చెప్పారు. అయినా పద్ధతి మార్చుకోకుంటే పీడీ యాక్టు అమలు చేస్తామన్నారు.

సమస్యలు చెబితే పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - దాచేపల్లి

ప్రజలు తన దృష్టికి ఏ సమస్యను తెచ్చినా పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి సీనియర్ నాయకులు నెల్లూరి రామకోటయ్య అన్నారు. కేసానుపల్లిలోని కస్తూర్బా పాఠశాల వద్ద కొండ చిలువ కలకలం నేపథ్యంలో ఆ పాఠశాల చుట్టూ ఉన్న పిచ్చి కంపను పొక్లెయినర్ ద్వారా శుక్రవారం తొలగింపజేశారు. దీనిపై విద్యార్థులతోపాటు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి- మాచర్ల



చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ బి.సూర్యప్రసాదరావు పిలుపునిచ్చారు. మాచర్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాల దినోత్సవం సందర్భంగా మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల్లోని 30 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు యువజనోత్సవ పోటీలు నిర్వహించింది. విజేతలకు స్థానిక వైభవ్ ఫంక్షన్ హాల్ నందు బహుమతులు ప్రదానం చేయగా ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సూర్యప్రసాదరావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ అంశాలతో పాటు క్రీడలు, డాన్స్, డిబేట్, వ్యాచరచన మొదలగు పోటీలో పాల్గొంటే పోటీతత్వం, అవగాహన పెరుగుతుందన్నారు. కెసిపి సిమెంట్స్ జిఎం వి.వెంకటరమణ మాట్లాడుతూ మన ప్రాంతంలో రోటరీక్లబ్ పిల్లల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీయటంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రోటరీ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ యువజనోత్సవాల్లో చాలామంది విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొని ఎన్నో అనుభవాలు పొందారన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఐదుగురు విద్యార్థినులకు సైకిళ్లను అందించినట్లు రోటరీ యూత్ కార్యక్రమాల కన్వీనర్ ఇక్కుర్తి శంకర్ తెలిపారు. అనంతరం యవజోత్సవాల పోటీల్లో 21 అంశాల్లో 43 విభాగాల్లో 390 మంది విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు కె.కృష్ణకుమారి, కార్యదర్శి ఎన్.సురేఖ, కోశాధికారి ఎ.లక్ష్మి, కార్యక్రమ దాతలు కె.నాగేశ్వరరావు, డాక్టర్ మురహరిరావు, రోటరీ సభులు ఐ.నరసింహారావు, టి.సత్యప్రసాద్, ఎ.కోటేశ్వర రావు, నాగూర్‌వలి, రామ్మూర్తి, ఎం.నాగేశ్వరరావు, పి.నరసింహారావు, డాక్టర్ దశరధ, టి.రాధ పాల్గొన్నారు.



ప్రణాళికాబద్ధమైన సాధనతో ఆర్మీ పరీక్షల్లో మంచి ఫలితాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రణాళికా బద్ధమైన సాధనతోనే ఆర్మీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని 23వ ఆంధ్ర బెటాలియన్ ట్రైనింగ్ జెసిఒ సుబేదార్ రేఖారామ్ అన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని నరసారావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే బి, సి సర్టిఫికెట్ పరీక్షలు రాసే ఎన్‌సిసి క్యాడెట్లకు కళాశాల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. సుబేదార్ రేఖారామ్ మాట్లాడుతూ రోజువారి ప్రణాళికతో, సమయానుకూలంగా చదవడం వల్ల ఆర్మీ, ఎన్‌సిసి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. పరీక్షలకు అవసరమైన మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ హైజిన్, ఫీల్డ్‌క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం జాతీయ సమైఖ్యతా తదితర అంశాలపై వివరించారు. ఇదిలా ఉండగా షిల్లాంగ్ డైరెక్టరేట్‌కు బదిలీపై వెళ్తున్న అనంతరం రేఖారామ్‌ను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీల్, కళాశాల ఎన్‌సిసి అధికారి మేడికొండ రాజేష్‌బాబు సన్మానించారు.



సూపర్ స్టార్ కృష్ణకు నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెలుగు చలనచిత్ర చరిత్రలో సంచనాలు సృష్టించిన సూపర్ స్టార్ కృష్ణ నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తెలుగు సినిమాకు ఆధునిక సాంకేతికను పరిచయం చేసిన ఘనుడని అభిమానులు కొనియాడారు. కృష్ణ ద్వితీయ వర్ధంతి ఈ సందర్భంగా శుక్రవారం నరసరావుపేట పట్టణం 9వ వార్డు శ్రీనివాసనగర్‌లోని కట్టా రాములు వృద్ధాశ్రమంలో టౌన్‌వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్‌బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎమ్‌డి.ఫారూఖ్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యమ్రకం నిర్వహించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు కృష్ణ చేసిన సేవలను లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి, బాగవతుల లక్ష్మీనారాయణ (దుర్గా స్టుడియో బాబు) కొనియాడారు. ఫారూఖ్ బాబు మాట్లాడుతూ వచ్చే ఏడాది కృష్ణ జయంతి నాటికి పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో కృష్ణ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం అభిమాన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



ఆలయాన్ని సందర్శించిన పల్నాడు ఎస్పీ

ప్రజాశక్తి - నకరికల్లు : కార్తీక పౌర్ణమి సందర్భంగా నరసింగపాడులోని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వరుని దేవస్థానాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ స్వాగతం పలికారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయానికి సందర్శకులు భారీగా తరలివచ్చారు. దేవస్థాన కార్యనిర్వాహక అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నరసరావుపేట పట్టణం, గ్రామాల్లోని శివాలయాలు కిటకిటలాడాయి.


ప్రజాశక్తి
7
గుంటూరు జిల్లా
శనివారం 16 నవంబర్ 2024

1.25 లక్షల మంది విద్యార్ధులకు వైద్య పరీక్షలు

గుంటూరు ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

బాలలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలో విద్యార్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ నాగలక్ష్మి రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో (ఆర్బిఎస్కె) భాగంగా విద్యార్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని జిల్లాలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో ఐదేళ్లలోపే మెదడు, శరీరం ఎదుగుదల ఉంటుందని, బాల్య దశలోనే అనారోగ్య సమస్యలను గుర్తించటం ద్వారా వైద్యచికిత్స అందించి పూర్తిగా సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. విద్యార్ధులకు రక్తహీనత, దృష్టిలోపాల సమస్యల వలన చదువుపై శ్రద్ధ తగ్గుతుందన్నారు. విద్యార్ధుల్లో ప్రాధమిక దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి శనివారం, పాఠశాలలో ప్రతి గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న దాదాపు 25,000 మంది చిన్నారులకు, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న లక్ష మంది బాల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎదిగే పిల్లల్లో ఆరోగ్యపరంగా, శరీర పరంగా అనేక సమస్యలు, అవగాహన లోపాలు ఉంటాయని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించే వైద్యులు వారితో



ఆరోగ్య పుస్తకాన్ని విద్యార్థికి అందజేస్తున్న కలెక్టర్

స్నేహితంగా ఉండి వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్ధుల ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు పరీక్షలు నిర్వహించిన ప్రతిసారి ఆరోగ్య పుస్తకంలో నమోదు చేయాలన్నారు.సమావేశం అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న విద్యార్ధులకు ఆరోగ్య పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మీ, డీఈఓ సి.వి.రేణుక, ఐసీడీసీ పీడీ ఉమాదేవి, డీఐఓ డాక్టర్ శ్రావణబాబు, ఆర్బీఎస్కే పీఓ డాక్టర్ జయరామకృష్ణ, డీప్యూటీ డీఈఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓలు ఖుద్దూస్, నాగేంద్రమ్మ, జ్యోతి కిరణ్, ఉర్దు డీఐ ఎస్కే ఎండీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్గా షేక్ సలీం

ప్రజాశక్తి - మంగళగిరి




మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా షేక్ సలీం నియమిస్తూ ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి శుక్రవారం విజయవాడ ఆంధ్ర రత్న భవన్లో విడుదల చేసిన ప్రకటనలో తెలి పారు. షేక్ సలీం 2019 అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు. కొన్నాళ్లపాటు నియో జకవర్గ ఇన్చార్జిగా కొనసాగారు. మధ్యలో కొన్నాళ్లపాటు ఆగి పోయారు. తిరిగి నియోజకవర్గ కన్వీనర్ గా నియమించారు.


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న తెనాలి చైర్పర్సన్

వార్డుల్లో చైర్పర్సన్ రాధిక పర్యటన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పురపాలక సంఘ పరిధిలో11, 12 వార్డుల్లో పారిశుధ్య పనులను శుక్రవారం తెనాలి మున్సిపల చైర్పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. ప్రజల సమస్యలను ఇంటింటికి తిరిగి తెలుసుకున్నారు. కాల్వల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తాచెదారాలను దగ్గరుండి శుభ్రం చేయించారు. పారిశుధ్య పనులపై కార్మికులకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కఠారి రత్నకుమారి, మున్సిపల్ సహాయ కమిషనర్ లక్ష్మీపతి, మున్సిపల్ ఎఈ సూరిబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ హెలెన్ నిర్మల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నూతన అధ్యక్ష , కార్యదర్శులు ఇతర కమిటీ సభ్యులు

ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టి చిన్న వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్లో మంగళగిరి డివిజన్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చిలకా మోరిస్ జిమ్రాన్ అధ్యక్షు వహించారు. సమావేశంలో పలు అంశాలను గురించి చర్చించారు. ప్రైవేట్ టీచర్లు, లెక్చర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఖాళీగా ఉంటున్న విద్యా వాలంటీర్లను మరల కొనసాగించాలని, ఆర్థికంగా వెనుకబడిన విద్యా వాలంటీర్ల కుటుంబాలను ఆదుకోవాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని సమావేశం తీర్మానించింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలకా మోరిస్ జిమ్రాన్, కార్యదర్శిగా కె లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులుగా షేక్ అమీర్, పి హేమలత, వి భువనేశ్వరి తదితలను ఎన్నుకున్నారు.


ఈమని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సాదియా ఆల్మాస్

బాలికలు క్రీడల్లో రాణించాలి : సాదియా

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆడపిల్లలు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని కామన్వెల్త్ పవర్ లిఫ్టర్ విజేత సాదియా అల్మాస్ అన్నారు. మండలంలోని ఈమని గ్రామంలోని సెంట్ జోసెఫ్ ఈఎంహెచ్ పాఠశాలలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ ఆటల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటల్లో పాల్గొనడం వలన శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండి చదువు లో బాగా రాణిస్తారు అన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను ఆటల్లో ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెరీన్ పి జోయ్, మేనేజర్ జాకోబ్ పిఈటి వర్ధన్రావు పాల్గొన్నారు.


సెంటర్ను ప్రారంభిస్తున్న మహమ్మద్ షరీఫ్, ఆలిం భాష

మంగళగిరిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి సాధన లక్ష్యంగా అన్వరి ఇస్లామిక్ సెంటర్లో ఏర్పాటు చేసిన హునర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను శుక్రవారం మంగళగిరిలో ఏపీ గవర్నమెంట్ అడ్వైజరీ మైనార్టీ అఫైర్స్ మహమ్మద్ షరీఫ్, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ ఆలిం భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ద్వారా ముస్లిం మహిళలకు స్వయం ఉపాధి మార్గాన్ని అందించడం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన సమాజ ప్రగతికి కీలకమని, ఈ విధమైన శిక్షణా కార్యక్రమాలు మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే మార్గంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కే శకుంతల, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కోటి దీపోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

మణిద్వీపం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద కోటి దీపోత్సవం కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొని జ్యోతిని వెలిగించి కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటిదీపోత్సవ కార్యక్రమంలో భక్తులు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో భారీ సంఖ్యలో పాల్గొని తిలకించారు. పానకాల స్వామి దేవస్థానం నుండి


కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

కాలినడకన బయలుదేరి కొండపైన గండాలయ్య స్వామి వద్ద ఏర్పాటుచేసిన జ్వాలా దీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, టీటీడీ మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రామకోటిరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు

కెఎల్యులో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్


మాట్లాడుతున్న డాక్టర్ శరత్ కుమార్

ప్రకృతి వైపరిత్యాలతో కలిగే విపత్తులను నియంత్రించాలంటే వాటి గురించి సరైన అంచనా, వ్యూహం, వేగంగా స్పందించగల గటం అనే మూడు అంశాలలో నైపుణ్యాన్ని గలిగి వుండాలని కె.ఎల్.యు ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.శరత్ కుమార్ అన్నారు. శుక్రవారం కెఎల్ డీమ్డ్ వర్సిటీలో బి.ఎ.(ఐ.ఎ.ఎస్) విభాగం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ-కమ్యూనికేషన్ వ్యవస్థ - అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సునిర్వహంచారు. సదస్సులో శరత్కుమార్ మాట్లాడుతు అభివృద్ధి చెందిన సాంకేతిక వ్యవస్థను ఉపయో గించి ప్రకతి విపత్తులను ఎంతో ముందుగానే పసిగట్టవచ్చని, దీని వలన ప్రాణ నష్టాన్ని నివారించే అవకాశం వుందన్నారు. విపత్తు నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ చట్టాలను గురించి , భారతీయ న్యాయ సంహితలో దీని గురించి పేర్కొనబడిన విషయాలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు.కార్యక్రమంలో వాతావరణ శాస్త్ర అధ్యయన విభాగ ఆచార్యులు డాక్టర్ జిసి హెచ్ సత్యన్నారాయణ, డా.జి.సి.హెచ్.సత్యనారాయణ , వర్సిటీ విసి డాక్టర్ జి పార్ధసారధి, రిజాస్ట్రార్ డాక్టర్ కె సుబ్బరావు, డాక్టర్ కిషోర్బాబు, డాక్టర్ కె ఆర్ ఎస్ ప్రసాద్; డాక్టర్ అనిల్కుమార్ తదితరులు ప్రసంగించారు.


విజయ శేఖర్ను సత్కరించిన సిఎస్ఆర్ యూత్ సభ్యులు

మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్కు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన బేతపూడి విజయ్ శేఖర్ను శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం జనసేన కార్యాలయంలో సిఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా విజయ శేఖర్ మాట్లాడుతూ తనకి ఈ పదవి రావడానికి కృషి చేసిన జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, జనసేన మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో అరవింద స్కూలు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

చిన్నతనం నుండి తన క్రీడా ప్రతిభను చాటుతూ, అందరి ప్రశంసలు పొందుతున్న ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద విద్యార్థి హసీష్ అని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇటీవల ఆత్మకూరు పరిధిలోని, మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, స్కేటింగ్ ప్రాంగణంలో జరిగిన 36వ ఇంటర్ డిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్షిప్లో ఆర్టిస్టిక్ కేటగిరీలో అండర్ -14 విభాగములో అరవింద విద్యార్థి హసీష్ ఇన్ లైన్ ఫ్రీస్టయిల్ విభాగములో రజత పతకం సాధించాడు. సోలో డాన్స్ విభాగంలో కాంస్య పతకాన్ని గెలుపొంది, తన ప్రతిభను చాటాడు. దీని ద్వారా తరువాత తమిళనాడు రాష్ట్రం, పొలాచ్చిలో జరిగే 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్కు అర్హత సాధించాడు. హాసిష్ కు శుక్రవారం అరవింద యాజమాన్యం బి. ఇంద్రాణి, సాయి అరవింద్ రజియా ఉపాధ్యాయులు అభినందనందించారు.


కళావేదికను ప్రారంభిస్తున్న మేకా ధామేశ్వర్ రెడ్డి తదితరులు

పెనుమాక జెడ్పి హైస్కూల్లో కళావేదిక ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక జిల్లా పరిషత్హై స్కూల్లో రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన కళావేదికను పాఠశాల అభివృద్ధి కమిటీ తరపున మేక ధామేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. తన తండ్రి మేక శివారెడ్డి పేరు మీద తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన కళా వేదిక సాంస్కృతిక సంబరాలకు వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. గత సంవత్సరం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు బి రమేష్ కళావేదిక అవసరాన్ని తన దృష్టికి తీసుకు వచ్చారని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్ణ చంద్రశేఖర రావు, ఉపాధ్యాయులు సిహెచ్ వి రాధాకష్ణ, శ్రీదేవి, స్థానికులు బి నాని, మహబూబ్ సుభాని, ఏం అంజిరెడ్డి, బి బ్రహ్మ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఐఓటి టెక్ ఎక్స్ ఫో ప్రదర్శనను ప్రారంభిస్తున్న డాక్టర్ కె.రాజశేఖరరావు

కెఎల్యులో సాంకేతిక ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనిర్శిటీలో శుక్రవారం ఐఓటి టెక్ పోను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలోని సజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారికి సైన్స్ పట్ల ప్రాథమికంగా అవగాహన కల్పించడం కోసం ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని బిఇఎస్-2 విభాగాధిపతి డాక్టర్ పిఎన్.వి. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వర్శిటీలోని కంప్యూటర్ భవనంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో మొదటి ఏడాది ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు పలు రకాల సెన్సార్లతో పనిచేసే వివిధ రకాల ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్ (ఐఓటి) ఎలక్ట్రానిక్ వాహనాలను ఎక్స్ఫోలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో మొత్తం 198 బృందాలుగా విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులు ఐఓటి టెక్నాలజీ వలన మానవుని దైనందిన జీవితంలో ఉపయోగించుకునే పరికరాలకు ఐఓటి టెక్నాలజీని ఏవిదంగా అనుసంధానం చేయాలో తాము తెలుసుకున్నట్లు విద్యార్థులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన బృందాలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వర్శిటీ విసి డాక్టర్ జి.పార్ధసారది వర్మ, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ ఎ.జగదీష్, డాక్టర్ వి.కృష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుమన్, డైరెక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఇంటింటికీ వెళ్లి ఓటరు దరఖాస్తులు పరిశీలించాలి

1.5 లక్షల ఎమ్మెల్సీ ఓట్ల పరిశీలన పూర్తి : డిఆర్ఒ ఖాజావలి

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల దరఖాస్తుల పరిశీలనలో బిఎల్ఓలు క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.ఎస్కె ఖాజావలి స్పష్టం చేశారు. శుక్రవారం అన్ని జిల్లాల ఏఈఆర్ఒలతో, గుంటూరు జిల్లాలోని బిఎల్ఒలతో ఇఆర్ఒ ఖాజావలి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. బిఎల్ఒలు ఆఫీసు వద్దకు డాక్యుమెంట్లు తెచ్చి ఇవ్వమని ఎవ్వరినీ అడగకూడన్నారు. డిగ్రీ ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ అటెస్టేషన్ సరిపోతుందని, ఇతర టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లు అవసరం లేదన్నారు. కేవలం డిగ్రీ సర్టిఫికెట్ ఉంటే చాలన్నారు. 2021 నవంబర్ 1 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీల ద్వారా డిగ్రీ పూర్తి చేసి, సదరు ప్రాంతంలో సాధారణ నివాసం ఉన్న పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటుకు అర్హులవుతారని అన్నారు. పరిశీలించిన అప్లికేషన్లు నవంబర్ 18 నాటికి ఇఆర్ఒ కార్యాలయానికి పంపించాలన్నారు. ఇప్పటి దాకా ఆన్‌లైన్‌లో వచ్చిన 2.83 లక్షల అప్లికేషన్లలో సుమారు 1.5 లక్షల అప్లికేషన్లు వెరిఫికేషన్ పూర్తి అయినట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన అప్లికేషన్లు బిఎల్ఒలు డౌన్‌లోడ్ చేసుకొని క్షేత్ర స్థాయిలో పరిశీలించే సమయంలో మరలా అటెస్టేషన్ కాపీ అడగాల్సిన అవసరం లేదన్నారు. వారు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అటెస్టేషన్ కాపీని అవసరం అనుకుంటే ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరిశీలించుకొని 'వెరిఫై విత్ ఒరిజినల్ అండ్ ఫౌండ్ కరెక్ట్' అని రాసి, బిఎల్ఒలు సంతకం చేస్తే సరిపోతుందన్నారు.

ఎఎన్‌యు ఎల్‌ఎల్‌బి డిగ్రీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగంలో నిర్వహిస్తున్న మొదటి ఏడాది బి.ఎ. ఎల్ఎల్ బి హానర్స్, బిబిఎ. ఎల్ ఎల్ బి హానర్స్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను శుక్రవారం వీసి ఆచార్య కే. గంగాధర రావు, రెక్టార్ ఆచార్య కే. రత్నషీలామణి విడుదల చేశారు. బిఎ ఎల్ఎల్ బి హానర్స్ లో 25 మందికి 24 మంది, బిబిఎ ఎల్ ఎల్ బి హానర్స్ కోర్సులో 25 మందికి 23 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఏ. శివప్రసాద్ రావు తెలిపారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవా లనుకునే విద్యార్థులు ఈనెల 19 లోగా ఒక్కొక్క పేపర్‌కు రూ.1820 చెల్లించి దరఖాస్తులను పంపాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య యం.సురేష్ కుమార్, ఆచార్య ఎల్. జయశ్రీ, బి ఓ ఎస్ చైర్మన్ ఆచార్య ఎన్. రంగయ్య, అధ్యాపకులు ఎస్. చంద్రశేఖర్ డాక్టర్ జి. సతీష్ కుమార్ బి. శ్రీరామ్ కోదండరాం పాల్గొన్నారు.

11న విజ్ఞాన్‌లో అంతర్జాతీయ సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో డిసెంబర్ 11 నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ సెమినార్‌ను నిర్వహి స్తున్నట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ సెమినార్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ 'ఎక్స్‌ప్లోరింగ్ కాంటెంపోరరి విస్తాస్ ఇన్ అప్లైయింగ్ (ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా ఇండస్ట్రీ ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్' అనే అంశంపై జరిగే సెమినార్‌కు ముఖ్య అతిథులుగా ఫ్రాన్స్ దేశంలోని లయోన్ యూనివర్సిటీ క్లాడే బెర్నార్డ్ నుంచి డాక్టర్ అనిస్‌తిలి, యూనివర్సిటీ ఆఫ్ గ్రెనోబెల్ నుంచి ప్రొఫెసర్ జీన్ ఫ్రాంకోయిస్ పాయిస్సన్, ఇన్సాడీ రౌన్ నుంచి ప్రొఫెసర్ థామస్ పాయిస్సన్, యూనివర్సిటీ ఆఫ్ డీ రౌన్ నుంచి డాక్టర్ టటైన బెస్సెట్, ఐఐటీ కాన్పూర్ నుంచి పద్మశ్రీ ప్రొఫెసర్ వీకే.సింగ్, ఐసీటీ బొంబాయి నుంచి ప్రొఫెసర్ ఎం.లక్ష్మికాంతం, యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ మాజీ వీసీ ప్రొఫెసర్ కేఎస్.రంగప్ప తదితరులు పాల్గొంటారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రహదారుల అత్యవసర మరమ్మతుల కోసం మంజూరు చేసిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా పకడ్బందీ ప్రణాళితో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ రహదారులు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ జిల్లాలో జరుగుతున్న రహదారుల అత్యవసర మరమ్మతుల పనులపై ఆర్అండ్‌బి, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో ఆర్అండ్‌బి గుంటూరు, తెనాలి, తాడికొండ సబ్‌డివిజన్ పరిధిలోని రాష్ట్రరహదారులు, ప్రదాన రహదారులలో 257 కీమీ అత్యవసర మరమ్మతుల కోసం రూ. 13.36 కోట్ల అంచనాతో 49 పనులను మంజూరు చేయటం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటికే ప్రారంభించిన 16 పనులను వేగవంతం చేయాలన్నారు. టెండర్లు పూర్తి అయిన వాటికి సంబంధిత కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్లు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, టెండరు దశలో ఉన్న వాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. పట్టణాల్లోని ప్రదాన రహదారులు, జాతీయ రహదారులకు అనుసంధానమైన రహదారుల మరమ్మత్తు పనులకు మొదటి ప్రాదాన్యత ఇచ్చి పూర్తి చేయాలన్నారు. మంజూరు చేసిన పనులలో 40 శాతం నవంబరు 30వ తేది నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఈఈ విశ్వనాథరెడ్డి, డీఈలు చిన్నయ్య, రాజేంద్రనాయుడు, లక్ష్మీనారాయణ, ఏఈలు, గుత్తేదారులు పాల్గొన్నారు.





బాలోత్సవ్ ప్రారంభిస్తునన మండలి బుద్ధప్రసాద్, వాసిరెడ్డి విద్యాసాగర్ , చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, తదితరులు

ధూం.. ధాం..గా వివిఐటిలో బాలోత్సవం

చిన్నారుల్లో సృజనాత్మకత వెలికితీయాలి : ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ తెలుగు బాలల పండుగ 'వివిఐటి బాలోత్సవ్-2024' నంబూరులోని వివిఐటి ఇంజినీరింగ్ కాలేజి ప్రాంగణంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. 20 అంశాలు, 61 విభాగాలలో మూడు రోజుల పాటు వేడుకగా బాలోత్సవ్ నిర్వహించ నున్నారు. తొలి రోజు వేడుకలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి ఎంతటి త్యాగాలకు అయినా సిద్ధపడాలని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న కళా నైపుణ్యాలను ప్రోత్సహించే విధంగా బాలోత్సవ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజనీర్లు మాత్రమే కాదని, ఇష్టం ఉన్న రంగంలో ముందుకు వెళ్లాలని అన్నారు. నిజమైన గెలుపు అంటే పదిమందితో కలిసి పనిచేయడం అని, ఆ గెలుపు సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై బాలోత్సవ్‌ను ప్రారంభించారు. వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, మండలి బుద్ధప్రసాద్ గంట మోగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం బాలోత్సవ్ ద్వారా జరుగుతుందని కొనియాడారు. చిన్న తనంలోనే విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహిస్తే భవిష్యత్ వారు ప్రతిభావంతులుగా మారతారన్నారు. చిన్నారులకు కళల పట్ల సరైన ప్రోత్సాహకం అందించి, ముందుకు తీసుకుపోవటం ద్వారా తెలుగు జాతికి మహోన్నతం లభిస్తుందన్నారు. భాషను గౌరవించుకోవాలని, నేర్చుకోవాలని, మాట్లాడాలని చిన్నారులకు సూచించారు. పాశ్చాత్యుల చేత కొనియాడబడిన భాష తెలుగు భాష అని అన్నారు. వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ చిన్నారులు ఆనందంగా ఉంటే అందరంగా ఆనందగా ఉంటారని, మూడు రోజుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని మధురానుభూతులు పొందాలని అన్నారు.









వైభవంగా తొలిరోజు బాలోత్సవ్

తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్ 2024 వేడుకలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులతో వివిఐటి కాలేజి ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొన్నది. మొదటి రోజు 23 అంశాలలో 9 విభాగాలలో 30 వేదికలపై చిన్నారుల కనువిందైన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. తొలిరోజు పోటీలలో 330 పాఠశాలలు నుండి 4000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జానపదనృత్యం, ఏకపాత్రా భినయం, సాంప్ర దాయ నృత్యం, సాంప్రదాయ వస్త్రధారణ వంటి విభాగాలు తొలిరోజు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అత్యధికంగా చిత్ర లేఖనం, శాస్త్రీయ నృత్యం విభాగంలో 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగులోనే మాట్లాడటం, తెలుగుపద్యం, వంటి విభాగాలు విద్యార్థులలో తెలుగుపై వున్న మక్కువను తెలియచేశాయి. బాలోత్సవ్ ప్రాంగణంలో గల్లా జయదేవ్ కుమారుడు గల్లా అశోక్ హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' నవంబరు 22న విడుదల కానున్న నేపథ్యంలో హీరో, హీరోయిన్ మానస చిన్నారులతో సందడి చేశారు. నంది అవార్డ్ దక్కించుకున్న కపిరాజు నాటకాన్ని ప్రదర్శించారు.

రాజధాని సమస్యలు సత్వర పరిష్కారం

సిఆర్‌డిఎ కార్యాలయంలో ప్రత్యేక డ్యాష్ బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి - తుళ్లూరు



గ్రీవెన్స్‌డేలో అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, రైతులు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం అధికారులు ప్రత్యేక డ్యాష్ బోర్డు ఏర్పాటు చేశారు. రాజధాని ప్రాంత రైతులు, అసైన్డ్ రైతులు, అమరావతి సామాజిక జీవనభృతి పొందుతున్న భూమిలేని పేదలు తదితరుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారు. అధికారుల బృందం గ్రీవెన్స్‌లో వచ్చే సమస్యలు, వాటి పరిష్కార వివరాలను డ్యాష్ బోర్డులో పొందుపరుస్తారని సిఆర్‌డిఎ అదనపు కమీషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ చెప్పారు. సెప్టెంబర్ 20 వ తేదీ నుంచి ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం గం 1 వరకు గ్రీవెన్ డే నిర్వహించడం జరుగుతోందని, రాజధాని ప్రాంత వాసులు వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రైతులు, ఇతరులు విన్నవించుకొని అక్కడికక్కడే పరిష్కరించుకుంటున్నారని, పెద్ద సమస్య అయితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 15 రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అధికారులు తెలిపారు. గ్రీవెన్స్ డే ప్రారంభించిన 8వారాల్లో రైతులు, ఇతరుల నుంచి వచ్చిన సమస్యలు 740 కాగా, వాటిలో 576 పరిష్కరించామని, మరో 164 పరిష్కరించాలన్నారు. శుక్రవారం గ్రీవెన్స్‌లో భూ సంబంధమైన వ్యవహారాలు 46, డెవలప్మెంట్ ప్రమోషన్స్1, హౌసింగ్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 1చొప్పున వినతులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె స్వర్ణమేరి, బి సాయి శ్రీనివాస్ నాయక్, జి భీమారావు, కెఎస్ భాగ్యరేఖ, డి హుస్సేన్ సాహెబ్, ఎ జి చిన్ని కృష్ణ, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

సంజీవయ్య నగర్ రైల్వేగేటు వద్ద మేజర్ పంపింగ్ లైన్‌పై ఏర్పడిన లీకులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు గారు అన్నారు. శుక్రవారం మేయర్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మరమ్మతు పనులను పరిశీలించారు. మేయర్ మాట్లాడుతూ పైప్‌లైన్ లీకుల వలన గుంటూరు నగరంలో అధిక ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. లీకు మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, త్రాగునీటి సరఫరా పునరుద్ధరించాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ లీకు మరమత్తు పనులను 36 గంటల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని అదేశించారు. నగరంలో తక్కెళ్లపాడు పంపింగ్‌లైన్ నుండి త్రాగునీటి సరఫరా జరిగే హెచ్‌ఎల్‌ఆర్, గుజ్జనగుండ్ల, స్తంభాలగరువు, వికాస్ నగర్, ఏటి అగ్రహారం, కోర్ట్ కాంపౌండ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఏఎంసి, కెవిపి కాలనీ రిజర్వాయర్ల పరిధిలోనే త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మిగిలిన ప్రాంతాల్లో యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. పర్యటనలో ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, డిఈఈలు కళ్యాణరావు, మధుసూదన్, ఏఈ నాగవేణి పాల్గొన్నారు.